మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 4.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12 + 4 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12 + 4 + 32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 240 ‖ వెల (Price) రూ.8.00

నవమి

ఆదివారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-12. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: నవమి సాయంత్రం 5-50 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 7-21 వరకు, తదుపరి అనురాధ. వర్జ్యం: ఉదయం 11-27 నుంచి పగలు 1-05 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-46 నుంచి సాయంత్రం 6-11 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-40 నుంచి సాయంత్రం 5-26 వరకు. అమృతకాలం: రాత్రి 9-15 నుంచి రాత్రి 10-53 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## దోసౌవాలా



**జైస్వాల్ డబుల్ ధమాకా**
**ఇంగ్లండ్‌పై 209 పరుగులతో విజృంభణ**

**ఆరు వికెట్లతో బుమ్రా అదుర్స్**

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 253 ఆలౌట్**

> 10

## పూనం ఇదేం రోగం!



**క్యాన్సర్‌పై అవగాహనకోసం చనిపోయినట్టు పోస్ట్**

**బతికే ఉన్నానంటూ ట్విస్ట్.. మండిపడ్డ నెటిజన్స్**

> 10

### • సాగునీటి నిర్వహణ చేతకాదా?



ప్రాజెక్టులను కాంగ్రెస్ సర్కారు కేఆర్‌ఎంబీకి అప్పగించడంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సాగునీటి నిర్వహణ చేతకాకే ప్రాజెక్టులను సర్కారు కృష్ణా బోర్డుకు అప్పగించిందని మండిపడ్డారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుపై రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. కృష్ణాజలాలకోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### • కేఆర్‌ఎంబీపై పోరాటమే..



శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించడంపై పార్టీపరంగా పోరాడుదామని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. శనివారం కేసీఆర్‌తో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సత్యవతిరాథోడ్ మనుమరాలిని కేసీఆర్ ఆప్యాయంగా పలుకరించారు.

# సాగర్.. ఇక ఎడారే!

## ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర విఘాతం

## శ్రీశైలం ప్రాజెక్టు నుంచి దిగువకు నీళ్లు రావడం ఇక గగనమే

### ఏపీకి వంతపాడేలా కేఆర్‌ఎంబీ ప్రొటోకాల్.. ట్రిబ్యునల్‌కు విరుద్ధంగా నిబంధనలు



**ఏం జరిగింది?**

మన నీళ్లు మనకు ఉంటయని సంబురపడ్డం..
మన కరెంటు మనకే వస్తదని సంతోషపడ్డం..
కానీ, కష్టపడి తెచ్చుకున్న నీళ్లు..కృష్ణార్పణం
విద్యుదుత్పత్తికి విఘాతంతో.. అంధకారం
తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీకి తాకట్టు
కాంగ్రెస్ సర్కారు మోసానికిదే తొలిమెట్టు!!

**ఏం జరుగుతున్నది..?**

ఏపీకి వంతపాడేలా కేఆర్‌ఎంబీ ప్రొటోకాల్..
ట్రిబ్యునల్‌కు విరుద్ధంగా రూల్ కర్వ్..
తెలంగాణకు శాపాలుగా నిబంధనలు..

**ఏం జరుగబోతున్నది..?**

విద్యుత్తు ఉత్పత్తి తగ్గిపోతది.. జలాలు
మళ్లిపోతయ్.. ఆయకట్టు ఎండిపోతది..
అన్నపూర్ణ తెలంగాణ.. ఆకలి కేకలేస్తది!

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ ప్రొటోకాల్ ఖరారు కాకుండా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించడంతో తెలంగాణ జలహక్కులకు తీవ్రవిఘాతం వాటిల్లనున్నది. సాగర్ ఆయకట్టు ఎల్లకాలం ఎండబెట్టాల్సిన దుస్థితి రానున్నది. సమయానికి విద్యుత్తు ప్రాజెక్టులు ఆదుకోలేని పరిస్థితి ఏర్పడనున్నది. అందుకు ప్రధాన కారణం శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు సీడబ్ల్యూసీ > 2వ పేజీలో

**ఏపీకి నీళ్లు.. మహారాష్ట్రకు వేడుకోలు!**

- ఇప్పటికే సాగర్ నుంచి ఏపీకి అదనంగా 5 టీఎంసీలు
- తాజాగా మరో 2 టీఎంసీల నీటికి అనుమతి
- అటు 'కొయినా' కోసం సర్కారు సంప్రదింపులు!

> 2

## ఉత్తముచ్చటేనా?



- అమాత్యా.. ప్రాజెక్టుల అప్పగింతపై నోరువిప్పరా?
- తెలంగాణ నీళ్లహక్కులకు తిలోదకాలిచ్చినట్టేనా?
- ప్రాజెక్టులప్పగించారంటున్న కేంద్రం, కేఆర్‌ఎంబీ
- ప్రభుత్వసమ్మతి లేకుండానే ఈఎన్సీ అంగీకరించారా?
- అధికారే సొంతంగా నిర్ణయాలు తీసుకోగలరా..?
- సాగర్‌ను తిరిగి స్వాధీనం చేసుకుంటారా? లేదా?
- ఇప్పటికీ స్పష్టతనివ్వని ప్రభుత్వం, ఆ శాఖ మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టులు, ఔట్‌లెట్లను అప్పగించారని ఒకవైపు కేంద్రజల్ శక్తిశాఖ, మరోవైపు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ)తోపాటు ఆయా సమావేశాల మినిట్స్ కూడా స్పష్టం చేస్తుండగా.. ఇంతవరకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం దీనిపై నోరు విప్పడంలేదు. ఇరిగేషన్ అధికారులు మాత్రమే ఆ వార్తలను ఖండిస్తూ.. పత్రికలను > 2వ పేజీలో

# అద్వానీకి భారతరత్న



**ఎక్స్‌లో వెల్లడించిన ప్రధాని**

**రాజకీయ కురువృద్ధుడు, బీజేపీ అగ్రనేతకు కేంద్రం అత్యున్నత గౌరవం**

**పలువురు నేతల అభినందనలు**

**ఆశయాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమన్న అద్వానీ**

**రథయాత్రతో దేశ రాజకీయాల్లో, హిందువుల్లో గుర్తింపు**

**బీజేపీకి సుదీర్ఘకాలం అధ్యక్షుడిగా పనిచేసిన రికార్డు**

**అత్యున్నత పౌరపురస్కారంతో విమర్శలకు మోదీ చెక్!**

బీజేపీ అగ్రనేత, రాజకీయ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ట్విట్టర్ (ఎక్స్)లో ప్రకటించారు. దేశాభివృద్ధిలో అద్వానీ పాత్ర కీలకమని కొనియాడారు. అద్వానీకి భారతరత్న దక్కడం చాలా సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు.

అత్యంత వినయం, కృతజ్ఞతతో ఈ అవార్డును అంగీకరిస్తున్నా. ఇది వ్యక్తిగా నాకొక్కడికే దక్కినది కాదు. నా ఆశయాలు, సిద్ధాంతాలకు లభించిన గౌరవంగా భావిస్తున్నా. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు. జీవితంలో ఇంత దృఢంగా, నిబద్ధతతో ఉండటానికి నా కుటుంబం అందించిన సహకారం మరువలేనిది. 14 ఏండ్ల వయసులో ఆరెస్సెస్ వలంటీర్‌గా చేరినప్పటి నుంచి నాకు అప్పగించిన ఏ పనినైనా నిస్వార్థంగా, అంకితభావంతో చేసి దేశానికి సేవలందించా. నా జీవితంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ, భారతరత్న అటల్ బిహారీ వాజపేయితో కలిసి పనిచేసినందుకు గర్విస్తున్నా. > 7

-ఎల్‌కే అద్వానీ

## మూడోవారంలోనే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్!



**కసరత్తు పూర్తిచేసిన కేంద్ర ఎన్నికల కమిషన్**

**పరిస్థితులు అనుకూలంగా మార్చుకొనే యోచనలో కేంద్రంలోని బీజేపీ సర్కారు**

**అయోధ్యలో రామోత్సవం ముగిశాకే ప్రకటన**

> 2

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేసిన అప్పులు**

| తేదీ | అప్పు |
|---|---|
| డిసెంబర్ 12 | 500 కోట్లు |
| డిసెంబర్ 19 | 900 కోట్లు |
| జనవరి 9 | 1,000 కోట్లు |
| జనవరి 16 | 2,000 కోట్లు |
| జనవరి 30 | 1,000 కోట్లు |
| మొత్తం | 5,400 కోట్లు |



# 56 రోజుల్లో అప్పు 5,400 కోట్లు

**మరో 2 వేల కోట్లకు ఆర్బీఐకి రాష్ట్ర సర్కారు ఇండెంట్**

**వచ్చే మూడు నెలల్లో 9 వేల కోట్ల అప్పుకు ప్రణాళిక**

**ఈ నెల 6న రిజర్వ్ బ్యాంకు బాండ్ల వేలం**

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం గత 56 రోజుల్లోనే ఆర్బీఐ నుంచి రూ.5,400 కోట్లు అప్పు చేసింది. తాజాగా మరో రూ.2 వేల కోట్ల అప్పు చేయనున్నది. దీనికోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంట్ సమర్పించింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలకు రూ.26,710 కోట్లను బాండ్ల వేలం ద్వారా ఇవ్వడానికి ఆర్బీఐ అంగీకారం తెలిపింది. ఆయా బాండ్లను ఈ నెల 6న ఆర్బీఐ వేలం వేయనున్నది. తాజా అప్పులో రూ.1,000 కోట్లను 11 ఏండ్ల కాల పరిమితితో, మరో రూ.1,000 కోట్లు 21 ఏండ్ల కాల పరిమితితో తెలంగాణ ప్రభుత్వం తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. మరో మూడు నెలల్లో రూ.తొమ్మిది వేల కోట్లు అప్పుగా తీసుకోనున్నది. మార్చి వరకు తెలంగాణ తీసుకోనున్న రుణాల వివరాలను ఆర్బీఐ ఇటీవలే విడుదల చేసింది.



## కడుపు మండి.. కాల్వకు గండి

హుస్సేన్‌మియా వాగు ఎండటంతో పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పొలాలన్నీ ఎండుతున్నాయి. దీంతో కడుపుమండిన అన్నదాతలు ఎస్సారెస్పీ 10 ఎల్ కాలువకు దస్తగిరిపల్లి వద్ద దిగువన గండిపెట్టారు. కాలువకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించారు. నీరంతా దిగువకు ఉరకలు వేస్తుండగా, దస్తగిరిపల్లి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. > 2

# కాంగ్రెస్‌పై చీటింగ్ కేసు!

- ఆ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది
- తక్షణమే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి
- జాబ్ క్యాలెండర్‌పై నిరుద్యోగులు ఉద్యమించాలి
- హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్‌ను వెంటాడుతం
- రేవంత్ తపస్సు చేసినా రాహుల్ ప్రధాని కాలేరు
- ఉగాది పండుగ అంత శ్రేష్ఠం మన బీఆర్‌ఎస్ పార్టీ
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటుదాం
- భద్రాచలంలో మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆ తర్వాత మరిచిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై పోలీస్ స్టేషన్లలో చీటింగ్ కేసులు పెట్టాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. హామీ ఇచ్చినట్టుగా వెంటనే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల బీఆర్‌ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు జరిగాయి. భద్రాచలంలోని > 5వ పేజీలో






## వై దిస్ కొలువుల వర్రీ..!

- ఐటీలో జాబ్స్ కోత.. లేఆఫ్‌ల మోత
- 20 ఏండ్ల కనిష్ఠానికి నియామకాలు
- ఫ్రెషర్లకు ప్రెషరే.. ప్లేస్‌మెంట్లకు కరువే
- ఉద్యోగాలపై కొవిడ్, ఉక్రెయిన్ కాటు
- జనవరిలోనే 30 వేల మందిపై వేటు > 6



## 700 కార్లతో భట్టి భార్య బలప్రదర్శన

- ఖమ్మం లోక్‌సభ స్థానానికి నందిని దరఖాస్తు
- భారీ కార్ల ర్యాలీతో హైదరాబాద్‌కు.. నందిని రావడంపై కాంగ్రెస్ పార్టీలో చర్చ
- 17 ఎంపీ స్థానాలకు 306 దరఖాస్తులు > 6


